


# "వసంత"

కదిలి పోతున్న సిటీ బస్సులో ఎక్కాలనుకున్న ప్రయత్నంలో కంగారుగా రాడ్ పట్టుకుని చేతిలో పుస్తకాలతో ఎక్కలేక తూలింది వసంత.

వెనకనుంచి ఆమె నడుముదగ్గర పట్టుకుని, ఎత్తి కార్లో ఎక్కించి తనుకూడా ఎక్కి "రైట్" అన్నాడు అబ్బాయి!

మొదట ఎక్కినందుకు సంతోషించినా, ఇంతమందిలో తన్ని నడుం దగిర పట్టుకున్న దెవరా అన్న సందేహం రావటంతో వెనక్కి తిరిగి చూసింది.

చీ-చీ తెమ్మన్నట్టుగా ధైర్యంగా నవ్వాడు అబ్బాయి!

వసంతకి ఒళ్ళు మండిపోయింది—అలా ఎక్కించినందుకు కాదుగాని ఇప్పుడు నవ్వినందుకు.

"హుఁ" అని హుంకరించి ముఖం తిప్పుకుంది. ఇంతలోనే బస్సు ఒక్క ఉదుటున బయల్దేరటంతో ఏ ఆధారంలేక నిలబడిన వసంత తూలి అతనిమీద పడింది!

రెండు భుజాలు పట్టుకుని ఆపి—

"మీరు ప్రతిదానికీ నామీద ఆధారపడటం బావుండలేదు! పైనున్న రాడ్‌ని పట్టుకోండి." అన్నాడు.

వసంతకి కోపం, అవమానం కలిసివచ్చాయి.

ఈ హడావుడిలో "టికట్ ప్లీజ్" అన్న కండక్టరు పిలుపు వినబడలేదు.

అబ్బాయి మట్టుకు "సెంటర్"కి అని రెండుటికెట్లకి డబ్బు ఇచ్చేసి ఒకటి వసంతకిచ్చి—

"ఇందులో నా తప్పులేదు. కండక్టరునాకే రెండు టికెట్లు అనుకున్నాడు" అన్నాడు చిలిపిగా నవ్వి.

* * *

హుషారైన నన్ని వేశాలతో, కమ్మని పాటలతో ఝుమ్మంటూ పరుగెత్తి ఇంటర్వెల్‌లో ఆగింది సినిమా.

రిగినకలలో విహరించినట్టున్న మనస్సుతో యథాలాపంగా పక్కకి చూసి ఉలిక్కిపడింది వసంత.

'ఆ' అబ్బాయి! బస్సులోనూ, తదాది కొన్ని రోజులుగా తనవెంట తిరుగుతున్న అతను!

అంతవరకు ఆమెవంకే చూస్తున్న శర్మ వసంత భంగారుచూసి సన్నగా నవ్వి—

"రిజర్వేషన్లలో ఉన్న చిక్కే ఇది," అన్నాడు స్వగతంలాగా.

మొదట అక్కడనుంచి లేచిపోదామనుకుంది కాని అది భయపడినట్లుంటుందనీ — పైగా అతనికి బస్సు టికెట్టు డబ్బులు బాకీ వున్నాననీ గుర్తించి "హుఁ" అని హుంకరించి ఊరుకుంది. పైగా కోపంతా నిండిపోయింది.

"కూల్ డ్రింక్సు సార్" అంటూ కుర్రాడు వచ్చి అతని చేతిలో ఒకగ్లాసు, వసంత చేతిలో ఒకటి పెట్టి రెంటిలో 'స్ట్రా' వేశాడు.

పిలవని పేరంటంగా వాడు చూపిస్తున్న చొరవకి విస్తుపోయినా—ఈసారి రెంటికీ తనే డబ్బిచ్చేసి బాకీ తీర్చేయాలని నిశ్చయించుకుంది వసంత.

మాట్లాడకుండా తాగేసింది. తీరా కుర్రాడికి డబ్బులివ్వబోయేసరికి—

"మాస్టారు ఇచ్చేశారండీ..." అన్నాడు వాడు.

"అదేమిటి నా డ్రింకు..." అంటూ సగంలోనే మాట ఆపేసింది కోపంవలన.

వాడు అందరినీ మించిన అఖండుడు!

"అదేమిటండీ— మీదేమిటి? వారిదేమిటి? ఎవరిస్తే ఏముంది?" అంటూ జేబు గలగల్లాడించుకుంటూ వెళ్ళిపోయాడు.

అవమానానికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి వసంతకి.

వసంత ముఖంచూసి శర్మకికూడా భయం వేసింది. "వాడు నేరుగావచ్చి నన్నే అడిగాడు" అన్నాడు ఫానువంక చూస్తూ.

* * *

పరీక్షు పాసయి ఆనర్సులో చేరింది వసంత...

"ఏయ్ రిక్షా, యూనివర్సిటీకి వస్తావా?" అడిగింది రిక్షావాడిని వసంత.

"రూపాయిప్పించండమ్మగారూ"

"రూపాయా, రెండణా?- పదణాలు ఇస్తాను"

"పెన వర్షం మానయినా ఇవ్వచ్చు కదండీ? నేనుమట్టుకు ఎక్కువేం అడిగానమ్మగారూ" అంటూ అయిష్టంగా లేచి నిలబడ్డాడు కట్టేందుకు.

దూరాన నిలబడి చూస్తున్న శర్మ సిగిరెట్టు పారేసి బూటుకాలితో తొక్కి రిక్షా దగ్గరికి వచ్చాడు.

రిక్షా ఎక్కబోతుని చీరకుచ్చెళ్ళు ఎత్తిపట్టుకుంది వసంత-

"కాలేజీకి రూపాయిస్తాను వస్తావుటోయ్" అన్నాడు శర్మ వసంతముఖంలోకి చూసినవ్వి.

వసంతముఖం కోపంతోనూ, అవమానంతోనూ ఎర్రబడింది "నువ్వడిగిన రూపాయిస్తానుగాని త్వరగా పద" అని ఎక్కబోయింది.

అవకాశం జారవిడుచుకునేంత మూర్ఖుడు కాదు రిక్షావాడు. అక్కడ అన్ని రిక్షాలున్నా వాళ్ళు పోటీపడటం చూసి ఇట్టే పసిగట్టాడు—ఇది అమ్మాయి, అబ్బాయిలమధ్య పోటీ అని.

"విన్నారు కదుటండీ అమ్మాయిగారూ. స్టూడెంటుబాబు రూపాయిస్తానంటున్నారు.

> అయ్యా! మీరు క్రిందటి వారం నా వద్ద తీసుకున్న గొడుగు ఇచ్చేస్తారా?
>
> "అరే! నిన్న సాయంకాలం నా స్నేహితుడొకడు వర్షం పడుతూంటే ఆ గొడుగు వేసుకు వెళ్ళాడు. మీకది అర్జంటుగా కావాలా?"
>
> "అవునండి. ఆ గొడుగుని ఎవరివద్దనుంచి తెచ్చానో ఆయన దానిని తిరిగి దాని యజమానివద్దకు చేర్చాలనుకుంటున్నాడు.

మీరు ఒకపావలా ఎగస్ట్రా ఇప్పించండి. కేలుగుర్రంలా వెళ్ళిపోదాం!"

అబ్బాయికి నవ్వాగలేదు. అమ్మాయికి ఏడుపాగటం లేదు.

వసంతకి ఒళ్ళు మండిపోయింది.

"సరే, రూపాయి పావలా ఇస్తాను పద" అంది పట్టుదల ఎక్కువవడం వలన. "అయినా ఊరి మొత్తంమీద పెద్ద లాయరుగారి కూతురు డబ్బుకి వెనకాడటమా? ఇన్సల్ట్—అందులోనూ ఒకమూల పరువు కర్పూరంలా ఆరిపోతుంటే!" అనుకుంది.

అబ్బాయికి హుషారెక్కువయింది.

"సరే ఇంతవరకు పెరిగింది కాబట్టి రూపాయిన్నర ఇస్తాను రావోయ్" అన్నాడు. సిగిరెట్టు అంటించి ఠీవిగా వసంతవైపు పొగ వదులుతూ.

రిక్షావాడికి మతిపోతోంది. బేరం ఫైసలు చేసుకోవటమూ, లేక—పాట ఇంకా పెరగనివ్వటమూ అన్న డైలమాలో పడ్డాడు. ఇద్దరూ వెళ్ళిపోయారంటే—చూపు మేర దూరంలో ఒక్క నరమానవుడు కూడా లేడు.

వసంత బలవంతాన కళ్ళనీళ్ళు ఆపుకుంటోంది. "శుభమా అని కాలేజీకి బయలుదేరితే—ఛీ, ఛీ, ఎవరిముఖం చూశానో" అని కాసేపు విధిని కోప్పడి తరువాత అబ్బాయిని తిట్టుదామనుకుందిగాని నోరురాలేదు. కారణం వర్షం చినుకులకి తడిసినజుత్తు విశాలమయిన నుదుటిమీద పడి దేవానంద్‌లా ఉండటం!

"ఈ అవస్థంతా ఎందుకమ్మాయిగారూ, రెండు రూపాయిలు ఇప్పించండి. ఇద్దరినీ ఎక్కించుకుని కాలేజీకాడ దింపుతాను—ముందు పరదా వేస్తాను లెండి" అన్నాడు సరదాగా.

వాళ్ళిద్దరూ అలా పోటీ పడుతుంటే వాడికికూడా తెగించ బుద్ధేసింది!

రిక్షావాడిసరదాచూసి ముచ్చటపడ్డాడు అబ్బాయి.

"నాకేమీ అభ్యంతరం లేదు. రెండు రూపాయలు నేనే ఇస్తాను."

"ఛీ; సిగ్గు లేకపోతేసరి. ఆడపిల్లలవెంట పడకపోతే-"అని సగంలోనే ఆపేసింది వసంత.

"మరింకెవరివెంట పడాలో?"

వసంత విసవిస నడిచి వెళ్ళిపోయింది మరో రిక్షాకోసం, శర్మ కూడా కదిలాడు.

రిక్షావాడు తెల్లబోయాడు-"రిక్షాబాబూ కాలేజీకి?"

"అక్కర్లేదోయ్!"

* * *

ఆనర్సులు చదివేవాళ్ళు ఒక విశేషాన్ని తెల్సుకోవాలి. సైన్సువాళ్ళకి జర్మను, ఆర్ట్సువాళ్ళకి ఫ్రెంచి నేర్పుతారు.

ఆ జర్మను క్లాసుకి అన్ని క్లాసులవాళ్ళు రావటంతో సుమారు ఒక వందమందిదాకా అవుతారు విద్యార్థులు. అందులో ఒక ఇరవయిదాకా అమ్మాయిలుంటారు. వాళ్ళు ముందుగా ఉన్న బెంచీలమీద కూర్చుంటారు.


[illegible] రాయటానికి వాళ్ళు [illegible] బల్లలమీద చేరతారు.


జర్మను మాస్టారు పాఠం చెప్తు పోతున్నాడు. 'ఉమ్లౌట్' ఎలా పలకాలన్న దానిమీద-నోరు 'ఊ' పలికేట్టు పెట్టి, అదలాగే ఉంచి, 'ఈ' అనమంటున్నాడు. క్లాసంతా 'ఈ' కూతలతో మోగిపోతోంది.

శర్మ మట్టుకు ఆ ధ్యాసలోలేడు వసంత వెనక బెంచీలో కూర్చున్న అతనికి ఆమెజడ చాలా అందుబాటులో కనబడింది.

తలంటి పోసుకున్న వెంట్రుకలని మగం

(46 వ పేజీ చూడండి)




# వసంతోదయం

(25 వ పేజీ తరువాయి)

డాకో వదులుగా అల్లి రిబ్బన్ లేకుండా వది లేసింది. ఫానుగాలికి ముంగురులు ఎగిరి పడుతున్నాయి!

డెస్కు కిందనుంచి చేతులు పోనిచ్చి వసంత జడ అందుకున్నాడు అతను. మెల్లిగా అల్లటం మొదలుపెట్టాడు.

ఈ తతంగం ప్రారంభమయిన చాలాసేపటికిగాని వసంత గ్రహించలేదు. తీరా అసలు విషయం పసిగట్టాక – "ఏం చేయాలి" అని తీవ్రంగా ఆలోచించింది ఒక్క క్షణం. మాస్టారుకి రిపోర్టుచేస్తే అల్లరి తప్ప లాభం శూన్యం.

వెంటనే రెండు చేతులూ వెనక్కి పోనిచ్చి అతని చేతిని పట్టుకుంది.

చేతిని పట్టుకుందని అబ్బాయి మురిసిపోయేంతలో మణికట్టు మీద బలంకొద్దీ గిచ్చేసింది!

"అమ్మో!" అని అరిచాడు బాధ భరించలేక!

క్లాసంతా పాఠాలు ఆపేసి అతని వంక తిరిగారు.

"ఏమయింది?" అడిగారు మాస్టరు.

గిచ్చిన భాగం నొక్కిపెట్టుకుని రక్తం పీల్చి – "ఏం లేదుసార్, దెబ్బ తగిలింది" అన్నాడు ఏడుపు ముఖంతో.

వసంతముఖం ఆనందంలో మెరిసిపోతోంది!

* * *

"వెంకటయ్యా, ఇవాళేగా పెళ్లివారు రావటం—అంతా సరిగా సర్దావా? అయితే తెలుసా? మేజిస్ట్రేటు—అంటే మనమీది అధికారన్నమాట. అలిగాడంటే సంబంధం చెడటం అలావుంచి మనకి కేసులు కూడా రావు!"

దగ్గిరుండి అంతా సదిరిస్తున్నాడు విశ్వనాథంగారు. "చిటికెలోనే అయిపోదండీ బాబుగారూ."

వసంత పకపకా నవ్వింది. "నీముఖం 'లేడీ' కాదురా 'రెడీ' అనాలి."

"అలాగేలెండమ్మగోరూ, తెలవబ్బాయిగా రాచ్చెకాక అలానే అందాంలెండి."

"వాసంతీ, నువ్వుకూడా—ఏదీ—వాళ్లు చాలా ధనవంతులు—తెలుసా?"

ఫలహారాలు ముగిశాయి.

"విశ్వనాథంగారూ, మరింకా ఆలస్యం దేనికి? వాయిదా వేసేందుకు మన కోర్టు కాదుగా" అంటూ మీసాలు దువ్వుకుంటూ నవ్వారు మాజిస్ట్రేటుగారు.

వసంత వచ్చి కూర్చుంది. తల కొద్దిగా ఎత్తి ఓరగా చూసింది.

శర్మ ఉలిక్కి పడ్డాడు. రోజూ రోడ్డు మీద ఎంతగా ఏడిపిస్తున్నా ఆ అమ్మాయినే ఇక్కడ ఇలా చూడవలసివస్తుందని అనుకో లేదు!

ఎంత పొడుగున్నా అతనికి ఏదో భయం గా ఉంది. కొంపతీసి తనా అమ్మాయి వెంట పడటం - ఆడ అల్లటం వగైరా చెప్పిందంటే ఇంక తన పరువు నిలుస్తుందీ?

వసంతమటుకు మునిముసి నవ్వులతో పెద్ద వాళ్ల ప్రశ్నలకి సమాధానా లిచ్చింది.

*　　*　　*

"ఏరా శర్మా, బావుందా అమ్మాయి? అన్నట్టు మీ క్లాసుమేటేగా!"

"బాగానే ఉంది కాని నేను చేసుకో నండి!"

ఆ అమ్మాయిని తను ఇన్నిసార్లు ఏడిపిం చాక తన్ని చేసుకునేందుకు ఒప్పుకోదు అన్న నమ్మకంతో - తను వెలితి పడటం ఇష్టం లేక అన్నాడు.

"అదేం ఖర్మరా! బంగారంలాంటి పిల్ల. చదువు, ఆస్తి అన్నీ ఉన్నాయి!" విస్తుపో యారు మాజిస్ట్రేటుగారు.

"ఎందుకో నాకే తెలియదు. నేను చేసు కోను. అంతే" గొంతు గద్గదికమైంది - వసం తని కాదంటున్నందుకు.

"అయితే ఇప్పుడెలాగ? తాంబూలాలు కూడా పుచ్చుకున్నానే - నీమీద నమ్మక ముంచి?"

"అంటే?" అర్థంకాక అడిగాడు శర్మ.

"తథాస్తు అనుకోవటం కూడా అయి పోయింది!"

"అయితే...ఆ అమ్మాయి ఒప్పుకుందా?" ఆదుర్దాగా అడిగాడు...

"వెంటనే ఒప్పుకుంది. పైగా యిదివరకే నిన్ను ఎరుగున్నానని చెప్పిందికూడా!"

గతుక్కుమన్నాడు శర్మ.

"...ఇంకేమన్నా చెప్పిందా?"

అయన నవ్వారు. "ఇంతకీ నీకిష్టమేనా?"

"మీ యిష్టం" హుషారుగా ఈలేసు కుంటూ ఊరిమీద పడ్డాడు.

*　　*　　*

"నిజంగా వసంతా, ఆడదాని మనస్సు గ్రహించడం చాలా కష్టం."

"మీరు బాగానే గ్రహించారుగా! అది సరేకానీండి - మా అమ్మ పోయినప్పటినుంచి ఆడ దిక్కులేక నానా యాతన పడి పోయానంటే నమ్మండి ... ఇహమీదట నిశ్చింత."

"ఏం?"

"మీరున్నారుగా!" అంది గోముగా వసంత.

"అమ్మ బాబోయ్! ఆ గాయం వారం రోజులదాకా మానలేదుగా!" అంటూభయం గా నవ్వుతూ ఆమెవంక చూశాడు.

నవ్వుతూ అతని చేతిని వసంత నిమురు తుంటే ఆమెను దగ్గరకు తీసుకున్నాడు శర్మ.

(89-వ పేజీ తరువాయి)

రెడ్డి, మంగిరెడ్డికి వేలువిడిచిన మేనల్లుడు!

అతనిమాటలు విన్నాక మంగిరెడ్డికి ప్రాణం లేచివచ్చింది!...ఈ సంగతి కూతురు కు చెప్పడానికి మంగిరెడ్డి ఇంట్లోకివెళ్ళాడు! లోపల గంగమ్మ కనిపించలేదు! ఇల్లంతా వెది కారు...ఆమె కనిపించలేదు!

మంగిరెడ్డి నెత్తినోరుకొట్టుకొన్నాడు!

ఆ రాత్రంతా ఆమెకోసం వెదుకుతునే వున్నారు...కానీ ఫలితము లేకపోయింది! మరునాడు సాయంకాలము వేటలమడుగులో గంగమ్మశవం తేలింది. ఆమె పెళ్లికూతురు లానే వుంది! ఊరందరు ఆమెను చూచి కళ్లనీళ్లు పెట్టుకొన్నారు. అక్కడే ఆ గుట్ట మీదే ఆమెను పూడ్చిపెట్టారు! ఆమె దేవతై వెలిసింది...రెండు నెలల అనంతరం చంద్రం శవం ఆ మడుగులోనే తేలింది! అతన్ని కూడా గంగమ్మ సమాధి ప్రక్కనె పూడ్చిపెట్టారు! ఆ ప్రేమికులగాధ అలా సమాప్తమైంది!

> (ప్లీడరు కూతురు, తండ్రితో బీచిలో)—నాన్నా ఆఖూనీ కేసు వాళ్ళు ఇప్పుడొచ్చి మనల్ని ఖూనీచేస్తే....................
>
> తండ్రి—దానికేం భయం తల్లీ! తరువాత కేసు మేస దాం లే!

అప్పటినించీ వేటమడుగును, గంగమ్మమడు గంటారు! ఆమె చనిపోయిన పున్నమిరోజున అక్కడ ఏటేటా పెద్దపండుగ చేస్తారు! రేపే గంగమ్మ పున్నమి! ఆమె చాల చల్లని తల్లి!" గార్డు కథ ముగించి ఆవలించి, చిటిక వేశాడు!

కుమార్ అకస్మాత్తుగా లేచి, బంగళా లోనికి వెళ్ళి బట్టలు మార్చుకొనివచ్చి

"డ్రైవర్ జీపులో ఎంత పెట్రోలు వున్నది" అన్నాడు!

"టాంకునిండా వుందిసార్" అన్నాడు డ్రైవరు.

"నీ సామాను, నా సామాను, ఐదు నిమి షాల్లో జీపులో పెట్టు" అని, రాజుతో "నేను ఆకస్మికంగా ఒకచోటికి వెళు తున్నాను. తెల్లవారి మీరంతా లారీమీద కోరుటూరువెళ్లి, లాంచీమీద హెడ్‌క్వార్ట ర్సుకు వెళ్లండి! శ్రమ కలిగిస్తున్నందుకు ఏమీ అనుకోవద్దు! వివరాలు నేను వచ్చాక చెబుతాను!" అన్నాడు.

రాజు మాట్లాడలేదు!

ఐదు నిమిషాల తరువాత జీపు బయలు దేరింది. కుమార్ డ్రైవ్ చేస్తున్నాడు ఎంత వేగంగా నడపడానికి ప్రయత్నించినా, కన్నాపురం చేరుకొనేటప్పటికి తెల్లవారి పోయింది. గుమ్మూరు చేరుకొనేటప్పటికి పది న్నర అయ్యింది. జీపు గోదావరినది దాటించ డానికి చాల ఆలశ్యమైంది. కుమార్ భద్రా చలం నించి బయలుదేరే టప్పటికి నాలుగు గంటలైంది. అక్కడికి తేగడ ముప్పయి మైళ్లు.

కుమార్ మనస్సంతా చెల్లమ్మమీదే వున్న "అది. పున్నమనాటిరాత్రి గంగమ్మ మడు గులో నాశవం తేలుతుం!" ఆ మాటలే అతని మనస్సులో మారుమ్రోగుతున్నాయి. ఆమెను తను ప్రేమించాడు. ఆమె లేకపోతే తనజీవితం వృధా. ఇన్నాళ్లు అతనిలో అజ్ఞాతంగా వున్న భావాలు మేల్కొన్నాయి!

గంటకు యాభైమైళ్ల వేగంతో వెళుతోంది జీపు. డ్రైవరు కొత్తసకంగారుపడుతున్నాడు. గుబ్బలమంగి వాగుదాటి సాగిపోతోంది.

ఐదు గంటలవుతుండగా, పెద్ద రోడ్డు నించి, జీపు, కొర్నపల్లి ఫారెస్టు రోడ్డుకి మళ్ళింది. ఆ దారిలో కుమార్ జీపును తొంద రగా నడపలేకపోతున్నాడు.

కాలానికి గల విలువ మానవునికి జీవితంలో అప్పుడప్పుడు మాత్రమే తెలిసివస్తుంది.

సూర్యుడు అస్తమిస్తాడనగా, కుమార్ గమ్మస్థానం చేరుకొన్నాడు! జీపులో నించి, క్రిందికి, ఉరికి, గంగమ్మ మడుగువైపుకు పరి గెత్తాడు. ఆత్రుతవల్ల అతనికి ఆయాసం అధిక మైంది. గుట్ట ఎక్కి కొంత దూరంలోని దృశ్యం చూచి కుమార్ స్తంభించిపోయాడు వందగజాల దూరంలో, గంగమ్మ దేవతవైపు ముఖం పెట్టి చెల్లమ్మ నిలబడి వున్నది. ఆమె కు ఇరవై గజాల దూరంలో, గంగమ్మ విగ్రహానికి దగ్గర రెండు చిరుత పులులు కూర్చొనివున్నాయి!

కుమార్ మెమ్మది మెమ్మదిగా, చెల్లమ్మను సమీపించి, ఆమె భుజంమీద చేయివేశాడు! ఆమె త్రుళ్లిపడి, వెనక్కి తిరిగి కుమార్‌ని చూచి "వచ్చారా" అని అతన్ని కౌగిలించు కొన్నది!

ఇద్దరు వాస్తవికానికి వచ్చేటప్పటికి చిరుత పులులు మాయమయ్యాయి!

"చూశారా? గంగమ్మ తల్లి మహాత్యం! ఆ చిరుతపులులే అడ్డం రాకపోతే నేనీ పాటికి!" కుమార్ ఆమె నోరు మూసేశాడు!

సమయానికి ఆ ఫారెస్టు గార్డు దేవుడిలా వచ్చి, ఆ కథ చెప్పి తనని మేల్కొల్పక పోయినట్లయితే...ఆ వూహను మనస్సు లోనే అణుచుకొని "ఔను గంగమ్మ చాల చల్లని తల్లి" అన్నాడు!

అప్పుడే గ్రామంలోనించి డోళ్ళ మ్రోత వినిపిస్తోంది!

"అదిగో పండుగ బాజాలు...వెన్నెల బాగానే సంబరం బయలుదేరింది" అన్నది చెల్లమ్మ!